మహానేతకు నివాళి


పేదలకు అన్నదానం చేస్తున్న బెటిన లంక




వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, అభిమానులు

ప్రజల మనిషి.. పేదల పెన్నిధి దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సోమవారం జోన్ పరిధిలో జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్స్‌మెంట్, 108 వంటి పథకాలను తీసుకొచ్చారన్నారు. నిరుపేదల సంక్షేమానికి అహర్నిషలు పాటుపడిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. అందుకే ఆయన పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. – కాచిగూడ/ముషీరాబాద్/కవాడిగూడ

లోతట్టు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండండి

• వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు • డివిజన్లలో ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్లు

నల్లకుంట: ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లకుంట కార్పొరేటర్ అమృత కోరారు. సోమవారం హుస్సేన్ సాగర్ నాలా పరీవాహక బస్తీలైన రత్నానగర్, సత్యానగర్, శివానంద్‌నగర్ బస్తీలలో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాగర్ నాలాలో వరద నీటి ప్రవాహాన్ని, బస్తీలో మ్యాన్‌హోళ్లను పరిశీలించారు. మ్యాన్‌హోళ్లలో నిండిన వ్యర్థాలను తొలగింపజేశారు. అలాగే నాలాను ఆనుకుని ఉన్న ఇళ్లను పరిశీలించి, వరద ఉధృతి పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వరద ప్రవాహం మరింత పెరిగితే హుస్సేన్‌సాగర్ నుంచి వరద నీటిని వదిలే అవకాశం ఉందన్నారు. నాలా పరీవాహక లోతట్టు ప్రాంత ప్రజలు రాత్రి వేళల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తున్న వేళ చెట్ల కింద నిలబడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఎంబీ. కిశోర్ కుమార్, నియోజక వర్గం నాయకుడు పాతకోటి మహేష్, జీహెచ్ఎంసీ వర్క్ సూపర్‌వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాలా పరీవాహక ప్రాంతాల పరిశీలన

అంబర్‌పేట: డివిజన్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో ఇబ్బందుల తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్ తెలిపారు. సోమవారం చెన్నారెడ్డి నగర్, పటేల్‌నగర్, ప్రేమ్‌నగర్, ప్రాంతాల గుండా ప్రవహించే మోహిన్ చెరువు నాలా ప్రాంతాలను పరిశీలించారు. వర్షపు నీటిని నేటికి అడ్డంకులు లేకుండా దిగువ ప్రాంతాలకు ఎప్పటికప్పుడు పంపించేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు.

వరదనీటి పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి: కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి: వరదనీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. కొన్ని రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలతో వరదనీటితో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. సోమవారం ఆమె సమస్యాత్మక ప్రాంతాలలో ఇంజినీరింగ్, వాటర్‌వర్క్స్ అధికారులతో కలసి పర్యటించి మాట్లాడారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని జవహర్‌నగర్ వద్ద చేపడుతున్న కచ్చా నాలా వరదనీటి పైపులైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వార్క్స్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, ఏఈ అబ్దుల్‌సలామ్, మహేష్, శంకర్, మల్లేష్, బీజేపీ నేతలు వినయ్‌కుమార్, రత్నాసాయిచంద్, శ్రీకాంత్, సురేష్, నవీన్‌కుమార్ సాయికుమార్, దొనేటి సత్యం, ఆనంద్‌రావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


హుస్సేన్‌సాగర్ నాలాలో వరద నీటిని పరిశీలిస్తున్న నల్లకుంట కార్పొరేటర్ అమృత

వరదనీటి సమస్యను పరిష్కరించండి: జైసింహ

వరదనీటి సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నేత ముఠాజైసింహ అధికారులను కోరారు. సోమవారం డివిజన్‌లోని అరుంధతినగర్, సబర్మతినగర్, అశోక్‌నగర్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల వ్యాప్తిని ఆరికట్టేందుకు మందును పిచికారి చేయన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్ మహేష్, నాయకులు ముదారి రాకేష్ కుమార్, పోతుల శ్రీకాంత్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ఆకుల శ్రీనివాస్, పి.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడ ప్రజలు జాగ్రత్తగా ఉండండి: కార్పొరేటర్ రచనశ్రీ

కవాడిగూడ: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవాడిగూడ కార్పొరేటర్ జి. రచనశ్రీ ప్రజలకు సూచించారు. హుస్సేన్‌సాగర్ నాలాలో వరద ఉధృతి పెరిగితే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సోమవారం కవాడిగూడ డివిజన్‌లో పర్యటించి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు. లోయర్ ట్యాంక్‌బండ్, ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పడిన గోతులను పూడ్చి వేయించారు. వర్షాల కారణంగా విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్, పరిమళ్ కుమార్, ఎంసీ మహేందర్ బాబు, ప్రభాకర్ గంగపుత్ర, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నష్ట నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి..

ముషీరాబాద్: కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్ట నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షుడు భిక్షపతి, కార్యదర్శి గౌనీ ఐలయ్య అన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. పశువులు, కోళ్లు కోల్పోయిన వారికి తగిన పరిహారం అందించాలని కోరారు. తెగిపోయిన చెరువులు, కుంటలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి ఆదుకోవాలన్నారు. ఇసుక మేటలు వేసిన భూములను సాగులోకి తెచ్చుకునేందుకు ఆర్థిక సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో తక్షణమే పంట బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.


పటేల్‌నగర్‌లో నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్


జవహర్‌నగర్‌లో అధికారులతో కలసి వరదనీటి పైపులైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావని, నేతలు


గుంతలకు పూడ్చివేత పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ


అరుంధతి, సబర్మతినగర్‌లో వరదనీటిని పరిశీలిస్తున్న ముఠా జైసింహ, నాయకులు

రేపు ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంకు పౌర సన్మానం

ముషీరాబాద్: తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంకు ఈనెల 4వ తేదీన ఆత్మీయ పౌర సన్మానం నిర్వహిస్తున్నట్లు టీజేఎస్ గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. బుధవారం ఉదయం 11గంటలకు లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కట్టమైసమ్మ దేవాలయంలో పూజల అనంతరం భారీ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఇందిరా పార్కు చౌరస్తా వద్ద కళారూపాలతో స్వాగతం, భీమా మైదానం వద్ద బస్తీవాసుల స్వాగతం, అశోక్‌నగర్ చౌరస్తాలో నిరుద్యోగులు, వివిధ సంఘాల నాయకులు స్వాగతం పలుకుతారన్నారు.

పురోహితులకు ఆర్థిక సాయం


పేద పురోహితులకు ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: నియోజకవర్గంలో పలు ఆలయాల్లో పూజాలు చేస్తున పేద పూరోహితులకు తనవంతు సహాయం చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేస్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే తన సొంత నిధులతో 14 మంది పురోహితులకు రూ.5 చొప్పున వ్యక్తిగతంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కొద్ది కాలంగా ప్రతి నెల పురోహితులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అండగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం పురోహితులు ఎమ్మెల్యేను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కూలిన ప్రహరీకి మరమ్మతులు చేపట్టండి


శ్మశానవాటిక ప్రహరీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా

కాచిగూడ: కూలిన ముస్లిం శ్మశానవాటిక ప్రహరీకి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముస్లిం శ్మశానవాటిక ప్రహరీ గోడ కూలిపోయింది. సోమవారం కార్పొరేటర్ శ్మశానవాటిక ప్రాంతాన్ని సందర్శించారు. కార్యక్రమంలో జహంగీర్, అమర్, మల్లికార్జున్, కృష్ణ, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మహిళలపై హింస 6 శాతం పెరిగింది

పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వర్షాల వల్ల వరదలతో నష్టపోయిన ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ డిమాండ్ చేశారు. సోమవారం పీఓడబ్ల్యూ 7వ మహాసభ ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు.వర్షాలకు రాష్ట్రంలో జనజీవనం స్తంభించిపోయిందన్నారు. వెంటనే ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో మహిళలపై హింస 6 శాతం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు హింసకు కారణమైన అశ్లీల సంస్కృతి, మద్యం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని తీర్మానించారు. దేశవ్యాప్తంగా ఆదివాసీల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. మధ్య భారతంలో ఆదివాసీల పోరాటాలపై జరుగుతున్న నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపు నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనసూయ, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగళ, డాక్టర్ సరిత పిట్ల, జ్యోతి, సీత, గీత తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్నూరుకాపుల 'చలో ప్రజా భవన్'

కాచిగూడ: మున్నూరుకాపుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈనెల 3వ తేదీన 'చలో ప్రజా భవన్'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ తెలిపారు. సోమవారం కాచిగూడలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా మున్నూరుకాపులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రజాభవన్‌లో జరిగే ప్రజావాణి అందజేయాలని కోరారు. వందలాది మందిగా ఒకే సమస్యపై వినతి పత్రాలను అందజేస్తే ప్రభుత్వం గుర్తించి సమస్యను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు. మున్నూరుకాపుల పేరు చివరన పటేల్ అనే పదం పై ప్రభుత్వమే గెజిట్ చేయాలన్నారు. అత్యధిక జనాభా కల్గిన మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రిపదవులు కేటాయించాలన్నారు. కాచిగూడలో ఉన్న మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాన్ని దేవాదాయ శాఖ పరిధి నుంచి తొలగించి మున్నూరుకాపులకు అప్పగించాలని కోరారు. స్వర్గీయ మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాములు, వెంపటి సోమన్న, కటికం మహేష్, బిలకంటి శ్రీనివాస్, రామిని సందీప్, అమరం శ్యామ్‌కుమార్, కిష్టంగారి ప్రకాష్, పుప్పాల ప్రభాకర్, పత్తి అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

పులిగారి గోవర్ధన్‌రెడ్డి



కవాడిగూడ: గ్రామీణాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం అని, వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయితీ రాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు, తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కో కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కవాడిగూడలోని న్యాయవాదుల జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో, తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల అభివృద్ధిని చూసి పక్క రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక్కడి సంక్షేమ పథకాలను అనుసరిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ప్రధాన భూమిక పోషిస్తారని అన్నారు. ఉత్సాహవంతులైన యువ సర్పంచ్‌లు తమ గ్రామ అభివృద్ధిలో పనులు చేయడానికి తగిన ఆర్థిక స్తోమత లేకున్నా వడ్డీకి రుణాలు తీసుకొచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేశారని పేర్కొన్నారు. సర్పంచుల పదవి కాలం ముగిసి 8 నెలలు కావస్తున్నా వారికి అధికారులు బిల్లులు చెల్లించలేదన్నారు. ఈ విషయంపై సర్పంచ్‌లు అధికారులకు, మంత్రులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను చెల్లించాలని ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

ప్రొ. నాగేశ్వర్‌రావుపై బెదిరింపులు మానుకోవాలి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు ప్రొ.ర్ నాగేశ్వర్‌రావుపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అనుచరులు వరుసగా బెదిరింపులకు పాల్పడటం అత్యంత బాధాకరమని వెంటనే అలాంటి చర్యలు మానుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పోలీసు ఉన్నతాధికారులు నాగేశ్వర్‌రావుకు రక్షణ కల్పిస్తు బెదిరింపులకు పాల్పడ్డ వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నాగేశ్వర్‌రావు ప్రకటనలో వాస్తవాలు లేవని భావిస్తే ఈటల రాజేందర్ ప్రెస్‌మీట్ ద్వారా ప్రజలకు తమ అభిప్రాయాలను చెప్పే అవకాశం ఉంటుందని అన్నారు. హైడ్రా ద్వారా జరుగుతున్న పరిస్థితులను విశ్లేషించి సీఎం రేవంత్‌రెడ్డిని సమర్థించారని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. బీజేపీకి హైడ్రా విషయంలో ఒక స్పష్టమైన విధానం ఉందా అని ప్రశ్నించారు. ఇలాంటి బెదిరింపులను మానుకోకపోతే భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

4న ఉషోదయ యుగం పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి: యువభారతి, నవ్య సాహితీ సమితిల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి, పరిశోధన ఆచార్య ఫణీంద్ర రచించిన పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథం ఉషోదయ యుగం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వేమరాజు విజయకుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన చిక్కడపల్లిలో మాట్లాడుతూ.. ఈనెల 4వ తేదీన సాయంత్రం 5గంటలకు తెలుగు భాషా నిలయంలో గ్రంథావిష్కరణ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

గణేష్ చవితి ఉత్సవాలకు ఎంపీ డా. కె.లక్ష్మణ్‌కు ఆహ్వానం



చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి ఆలయంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు రావాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు ఆలయ ఈవో పి.లక్ష్మారెడ్డి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..... వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధాలతో ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. బీజేపీ నాయకులు రత్నసాయిచంద్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, సురేష్, అరుణ్‌కుమార్, ఆనంద్‌రావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాజు, కమిటీ సభ్యుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆమరణ నిరాహార దీక్షపై ప్రభుత్వం స్పందించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలనే డిమాండ్‌తో గాంధీ ఆసుపత్రిలో బీసీ నాయకులు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షపై ప్రభుత్వం స్పందించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. సోమవారం బీఎల్‌పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకుల దీక్షకు సంఘీభావాన్ని ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, బీసీ కులాలకు సంవత్సరానికి రూ.20వేల కోట్లు, సివిల్ కాంట్రాక్టుల్లో బీసీ కులాలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం తాత్సారం ఎందుకు చేస్తోందని విమర్శించారు.

గోవులకు రక్షణ కల్పించాలి


మహేష్ అగర్వాల్

కాచిగూడ: నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వరదల్లో గోవులు కొట్టుకుపోతున్నాయని... గోవులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పశుసంవర్ధక శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిదేనని గోశాల ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. సోమవారం కాచిగూడలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మం, మహబూబాబాద్, కొమరంభీమ్ తదితర జిల్లాల్లో పశువులు వరదల్లో కొట్టుకుపోయాయని, పశు సంపద అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో పాటు, వర్షాలతో పశువులు అనారోగ్యానికి గురువున్నాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తోందని ఆయన అన్నారు. పశు వైద్యులను గ్రామాలకు పంపించి పశువులకు వైద్యం అందించాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. పశుసంపద అంతరించిపోకుండా పశువులకు పశుగ్రాసం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

- నల్లకుంట ఎస్‌హెచ్‌వో జగదీశ్వర్‌రావు
- మండపాల వద్ద నీటి డ్రమ్ములు, ఇసుక సంచులు అందుబాటులో ఉంచుకోవాలి



నల్లకుంట: గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నల్లకుంట ఎస్‌హెచ్‌వో జగదీశ్వర్‌రావు అన్నారు. సోమవారం నల్లకుంట పీఎస్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా నిర్వహించుకోవడానికి పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పాటించాలన్నారు. ఇతర మతాల వారిని ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా డ్రమ్ముల్లో నీరు, సంచుల్లో ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో కమిటీ సభ్యుల ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

బీసీల సమస్యలపై రాజకీయ పార్టీలు గళం విప్పాలి

బీసీ కమిషన్ మాజీ సభ్యుడు జూలూరు గౌరీశంకర్


కాచిగూడలోని ప్రతిమ ఆస్పత్రిలో జక్కని సంజయ్‌కుమార్‌ను పరామర్శిస్తున్న గౌని శంకర్

కాచిగూడ: బీసీల కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు గొంతు విప్పి మాట్లాడాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు జూలూరు గౌరి శంకర్ అన్నారు. సోమవారం కాచిగూడలోని ప్రతిమ హాస్పిటల్‌లో తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్న బీసీ నేత జక్కని సంజయ్ కుమార్‌ను ఆయన పరామర్శించారు. దీక్ష చేస్తున్న నేతలకు మరింత మెరుగైన వైద్యాన్ని ప్రభుత్వమే అందించాలన్నారు. వారికి ఏమైనా జరిగితే అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి


చిన్నారులతో మొక్కలు నాటిస్తున్న జనహిత సభ్యులు

చిక్కడపల్లి: జవహర్‌నగర్ టీఆర్టీ గ్రౌండ్‌లో జనహిత ఫ్రెండ్స్ అసోసియేషన్ సోమవారం చిన్నారులతో కలసి మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచారు. ప్రకృతి సంరక్షణలో ప్రతి వ్యక్తి పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, చెట్ల పెంపకంపై పిల్లలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జనహిత ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్, సత్యం దోనేటి, మైఖేల్ ప్రసన్న, కాలేబ్, చిన్నారులు విరాట్, మణి, ధను, చిన్నులు పాల్గొన్నారు.

రూ.2వేలు ఇవ్వలేదని ఇద్దరిపై దాడి


బాగ్‌లింగంపల్లిలో చాయ్ మాస్టర్‌పై దాడి చేస్తున్న నిందితులు

చిక్కడపల్లి: రూ.2వేలు ఇవ్వలేదని చాయ్ మాస్టర్‌తో పాటు అతడి సహాయకుడిని ఇద్దరు యువకులు దాడి చేశారు. బాగ్‌లింగంపల్లిలోని ఓ పాన్ షాప్‌కు వచ్చిన నరేశ్, చోటు ఆలియాస్ నవీన్ ఆదివారం రాత్రి అక్కడ పనిచేసే చాయ్ మాస్టర్ అభిలాష్‌కు రూ.2వేలు ఇవ్వాలని గొడవకు దిగారు. మాస్టర్‌ను అతడితో పని చేస్తున్న రఫీక్‌లను దారుణంగా కొట్టారు. దీంతో బాధితులు చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు కేసున మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దాడులకు దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ రమేష్‌కుమార్, సీఐ సీతయ్య తెలిపారు.